క్లుప్తంగా

టేకు దుంగల పట్టివేత



సిరికొండ: మండలంలోని పాకాల అటవీ ప్రాంతం నుంచి ఆదివారం రాత్రి టేకు దుంగలను అక్రమంగా తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎఫ్‌ఆర్వో ఎంవీ నాయక్ సోమవారం తెలిపారు. బదావత్ నవీన్‌కు చెందిన ట్రాక్టర్‌లో 27 టేకు దుంగలను తరలిస్తున్నారని ఆయన తెలిపారు. ట్రాక్టర్‌ను సీజ్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. తూంపల్లి సెక్షన్ ఆఫీసర్ గంగారెడ్డి, బీట్ ఆఫీసర్లు శ్రీకాంత్, సరిత, హరీష్, బేస్ క్యాంపు సిబ్బంది పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు లబ్ధి



సిరికొండ: కాంగ్రెస్ పాలనతోనే అన్ని వర్గాలకు లబ్ధి చేకూరుతుందని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో సోమవారం కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలపై ఆయన ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ హయాంలో పేదలకు పంచిన భూములకు ప్రస్తుత ప్రభుత్వం కొత్త పాసు పుస్తకాలు మంజూరు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వాటికి పరిష్కారం లభిస్తుందన్నారు. నాయకులు రవి, బాలనర్సయ్య, గౌస్, రమేష్, ఆసిఫ్, నర్సింగ్, నర్సారెడ్డి, సంతోష్, దిగంబర్ పాల్గొన్నారు.

అర్హులకే దళితబంధు ఇవ్వాలి



సిరికొండ: దళితబంధు పథకాన్ని అనర్హులకు కాకుండా అర్హులైన పేదలకు ఇవ్వాలని దళిత మహిళలు డిమాండ్ చేశారు. ఈమేరకు మండలంలోని న్యావనంది గ్రామంలో సోమవారం వారు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం పేదవాళ్లకు దళితబంధు వెంటనే మంజూరు చేయాలన్నారు. నాయకులు ముత్తెన్న తదితరులు పాల్గొన్నారు.

నియామకం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని కేర్ డిగ్రీ కళాశాలలో సోమవారం బీసీ కులాల సమావేశం నిర్వహించారు. ఈక్రమంలో బాల్కొండ నియోజక వర్గంలోని సావెల్ గ్రామానికి చెందిన నెల్ల లింగన్నను నియోజకవర్గ అధ్యక్షుడిగా ఎన్నుకున్నట్లు జిల్లా అధ్యక్షుడు నరాల సుధాకర్ పేర్కొన్నారు. నాయకులు బుస్స ఆంజనేయులు, ఆకుల ప్రసాద్, రవిందర్, నారాయణరెడ్డి, శ్రీలత, శేఖర్, స్వామి, విజయ్, సంజీవ్, బక్కన తదితరులు పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు



ఖలీల్‌వాడి: చలో హైదరాబాద్‌కు తరలివెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల గోవర్ధన్ పేర్కొన్నారు. నగరంలోని పోలీస్‌స్టేషన్‌లో నిర్బంధించిన ఆశా కార్యకర్తలను సోమవారం ఆయన పరామర్శించారు. ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్లను నెరవేర్చాలన్నారు. నాయకులు కటారి రాములు, ధ్యారంగుల కృష్ణ తదితరులున్నారు.

చేగువేరాకు ఘన నివాళి



నిజామాబాద్‌అర్బన్: నగరంలోని ఎస్‌ఎఫ్‌ఐ (భారత విద్యార్థి ఫెడరేషన్) కార్యాలయంలో సోమవారం పోరాటయోధుడు చేగువేరా వర్ధంతి నిర్వహించారు. ఈసందర్భంగా సంఘ ప్రతినిధులు చేగువేరా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నాయకులు మహేష్, వాగ్మారే విశాల్, గంగ ప్రసాద్, శివ, మోతిలాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నగర అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి

- మేయర్ నీతూకిరణ్
- నగరంలోని 17వ డివిజన్‌లో అభివృద్ధి పనులు ప్రారంభం



నగరంలోని 17వ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేయర్ నీతూకిరణ్

నిజామాబాద్‌నాగారం: నిజామాబాద్ నగర అభివృద్ధికి అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తా కృషి చేస్తున్నారని మేయర్ దండు నీతూకిరణ్ అన్నారు. నగరంలోని 17వ డివిజన్‌లో సోమవారం రూ. 12లక్షలతో 50వేలతో పలు అభివృద్ధి పనులకు ఆమె శంకుస్థాపన చేశారు. అలాగే 9వ డివిజన్‌లో రూ. 10లక్షలతో చేపట్టే పనులకు మేయర్ శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ.. నగర అభివృద్ధిలో అర్బన్ ఎమ్మెల్యే పాత్ర క్రియాశీలమన్నారు. నగరానికి రూ.కోట్లలో నిధులు మంజూరు చేస్తున్నారన్నారు. ఇందులో భాగంగా మంజూరైన నిధులతో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నామన్నారు. కార్పొరేటర్లు మాయావర్ సవిత, సాదు సాయివర్ధన్, ఇంజినీర్లు, స్థానికులు పాల్గొన్నారు.

ఈ–పంచాయతీ ఆపరేటర్ల సమ్మె విరమణ



డీపీవో జయసుధకు సమ్మె విరమణ పత్రాన్ని అందజేస్తున్న ఆపరేటర్లు

సుభాష్‌నగర్: జిల్లా పంచాయతీ కార్యాలయం, ఈ–పంచాయతీ విభాగంలో జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు చేపట్టిన సమ్మెను సోమవారం విరమించారు. ఈమేరకు జిల్లా పంచాయతీ అధికారికి సమ్మె విరమిస్తున్నట్లు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా తెలంగాణ ఈ–పంచాయత్ టెక్నికల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు నరహరి మాట్లాడుతూ.. గత నెల 29నుంచి అక్టోబర్ 8వరకు శాంతియుత సమ్మెను చేపట్టామని తెలిపారు. తమ సమస్యల పరిష్కారానికి ఆర్థిక, వైద్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్ హామీనిచ్చారని పేర్కొన్నారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు సమ్మెను విరమించామన్నారు. తమల్ని తిరిగి విధుల్లో చేర్చుకోవాలని ఆయన కోరారు. జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలి



మాట్లాడుతున్న సొసైటీ చైర్మన్ శేఖర్‌రెడ్డి

నిజామాబాద్ రూరల్: రైతులకు అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘ చైర్మన్ శేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. జిల్లాకేంద్రంలోని సహకార సంఘంలో సోమవారం ఆయన డైరెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రుణమాఫీ అయిన అన్నదాతలకు మళ్లీ కొత్త రుణాలు ఇవ్వనట్లు పేర్కొన్నారు. సమావేశానికి పలువురు రైతులు తరలివచ్చి ఆందోళన చేపట్టారు. గత సంవత్సర తప్పుడు రసీదులతో రైతులను మోసం చేసిన సీఈవో శివరామరాజు నుంచి డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు. చైర్మన్, వైస్ చైర్మన్‌లు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో శాంతించారు. డైరెక్టర్లు, సీఈఓ విష్ణు తదితరులు పాల్గొన్నారు.

‘గృహలక్ష్మి’ దరఖాస్తుల వెల్లువ



‘గృహలక్ష్మి’ పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. నగరంలోని మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 12గంటల వరకు అధికారులు గృహలక్ష్మి దరఖాస్తులను స్వీకరించగా, మహిళలు తరలివచ్చి దరఖాస్తులు అందజేశారు. – సాక్షి స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నిజామాబాద్

సంక్షిప్తం

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక

డిచ్‌పల్లి(నిజామాబాద్‌రూరల్): ఇటీవల ఇందల్వాయిలో స్కూల్ గేమ్స్ అండర్–17 ఉమ్మడి జిల్లా ఖోఖో పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మండలంలోని ధర్మారం(బి) గురుకుల బాలికల పాఠశాల/కళాశాల విద్యార్థిని అంకిత ప్రతిభ చూపి, రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఖో– ఖో పోటీలకు ఎంపికైంది. సోమవారం విద్యార్థినిని ప్రిన్సిపాల్ సంగీత అభినందించారు.

గ్రంథాలయం భవన నిర్మాణ పనులకు భూమిపూజ

సిరికొండ: మండల కేంద్రంలో నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణ పనులకు సోమవారం భూమిపూజ చేశారు. ఎంపీపీ సంగీతరాజేందర్, సర్పంచ్ రాజారెడ్డి, వైస్ ఎంపీపీ రాజన్న, ఉపసర్పంచ్ కృష్ణ, సంతోష్‌రెడ్డి, అన్సర్, శంకర్, గంగాధర్, సాయిచరణ్, ఆదిత్య, చింటు పాల్గొన్నారు.

హెల్త్ సబ్ సెంటర్ ప్రారంభం



ధర్పల్లి: మండలంలోని రేకులపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని సోమవారం ఎంపీపీ సారిక హనుమంతురెడ్డి ప్రారంభించారు. అనంతరం మైనారిటీ కమ్యూనిటీ భవన నిర్మాణానికి, హెల్త్ సబ్ సెంటర్ ప్రహరీ నిర్మాణానికి భూమిపూజ చేశారు. సర్పంచ్ రాజేందర్, మెడికల్ ఆఫీసర్ అరవింద్, ఎంపీటీసీ కరుణాకర్ పాల్గొన్నారు.

ఎన్‌సీపీ కార్యాలయం..

ఇందల్వాయి: మండల కేంద్రంలో ఎన్‌సీపీ కార్యాలయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సునిల్ జాదవ్ సోమవారం ప్రారంభించారు. రూరల్ నియోజకవర్గం నుంచి పార్టీ అభ్యర్థిగా దేవితండాకి చెందిన శివరాం మహరాజ్‌కి టికెట్ ఇచ్చినట్లు తెలిపారు. పార్టీ నాయకులు, గిరిజనులు పాల్గొన్నారు.

నుడా చైర్మన్‌కు సన్మానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని నుడా కార్యాలయంలో సోమవారం నుడా చైర్మన్ ఈగ సంజీవరెడ్డిని టీఎన్జీవోఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆలుక కిషన్, శేఖర్ సన్మానించి, అభినందనలు తెలిపారు. మాజీ కార్యదర్శి అమత్ కుమార్, నారాయణరెడ్డి, శ్రీనివాస్, జాఫర్, జాకీర్ ప్రసాద్, సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ రికవరీ

ఖలీల్‌వాడి: నగరంలోని రైల్వేస్టేషన్‌లో మే నెలలో ఓ వ్యక్తి సెల్‌ఫోన్ చోరీకి గురవడంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. సోమవారం పోలీసులు సీఈఐఆర్ ద్వారా ఫోన్ ఆచూకీ కనిపెట్టి బాధితుడు గాంధారి భాగ్య నరేందర్‌రెడ్డికి అందజేశారు. ఎస్‌హెచ్‌వో విజయ్‌బాబు, సిబ్బంది ఉన్నారు.

శంభునిగుడిలో అన్నదానం

నిజామాబాద్ సిటీ: నగరంలోని శంభునిగుడిలో సోమవారం భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్‌గా గాండ్ల లింగం సోమవారం బాధ్యతలు స్వీకరించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా భక్తులకు చైర్మన్, డైరెక్టర్లు అన్నప్రసాదం వితరణ చేశారు.

మోపాల్ ఎస్సైగా బాధ్యతల స్వీకరణ

మోపాల్: మోపాల్ ఎస్సైగా మిల్కూరి గంగాధర్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా గంగాధర్ మాట్లాడుతూ.. మండలంలో అందరి సహకారంతో నేరాల అదుపునకు కృషి చేస్తామన్నారు. అనంతరం ఏసీపీ కిరణ్‌కుమార్, సీఐ వెంకటనారాయణను కలిశారు. ఏఎస్‌ఐలు దయాళ్‌సింగ్, రమేష్, సిబ్బంది ఉన్నారు.

బజాజ్ పల్సర్ ఎన్150 ఆవిష్కరణ



నిజామాబాద్ సిటీ: నగరంలోని బజాజ్ షోరూంలో సోమవారం బజాజ్ కంపెనీ నూతన బైక్ పల్సర్ ఎన్150 మోడల్ బైక్‌ను ఎస్‌బీఐ ఎస్‌ఎంఈ ఏజీఎం మునుగల రమేష్, విజయ గణపతి బజాజ్ ఆటోమోటివ్ ఎండీ ఎం వీరేషం ఆవిష్కరించారు. ఎస్‌బీఐ రిలేషన్‌షిప్ మేనేజర్ అనిల్‌కుమార్, షోరూం ఎండీ మహంకాళీ వేణుగోపాల్, మేనేజర్ శ్రీధర్ పాల్గొన్నారు.

సమాచారం..

11న విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక

నిజామాబాద్‌నాగారం: నగరంలోని టౌన్–2 పరిధిలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 11న ‘విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక’ నిర్వహించనున్నట్లు ఏడీఈ తోట రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు. దుబ్బ ప్రాంతంలోని గుర్బబాది రోడ్ మున్నూరుకాపు సంఘంలో ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.00గంటల వరకు కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. నగరంలోని టౌన్–2 పరిధిలో డీ–2 సెక్షన్ తిలక్ గార్డెన్, డీ–3 సెక్షన్ దుబ్బ, డీ–9 సెక్షన్ సుభాష్ నగర్, డీ–5 సెక్షన్ గంగాస్థాన్‌లలోని వినియోగదారులు తరలివచ్చి తమ సమస్యలను విన్నవించాలన్నారు.

ఫ్లెక్సీలు, హోర్డింగ్‌ల తొలగింపు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): ఎలక్షన్ కోడ్ అమలులోకి రావడంతో రాజకీయ పార్టీల నాయకులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించడంతోపాటు వాల్‌రైటింగ్‌లను చెరిపేస్తున్నారు. మోపాల్ తహసీల్దార్ ఖాజాఖుద్బుద్దీన్ సోమవారం ఆయాశాఖల అధికారులకు ఎలక్షన్ కోడ్‌పై అవగాహన కల్పించారు. అనంతరం తహసీల్దార్ ఆదేశాల మేరకు సిబ్బంది ఫ్లెక్సీలు, హోర్డింగ్‌లను తొలగించారు. సమావేశంలో ఎంపీడీఓ లింగం నాయక్, డీటీ మునీరుద్దీన్, ఎంపీఓ ఇక్బాల్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్ఫూర్తి వనానికి మట్టి సేకరణ

నిజామాబాద్ రూరల్: మండలంలోని ముబారక్‌నగర్‌లో సోమవారం ‘మేరీ మాటి–మేరా దేశ్’ కార్యక్రమంలో భాగంగా బీజేపీ నాయకుడు కులాచారి దినేష్ పార్టీ నేతలతో కలసి మట్టి సేకరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో ఏర్పాటు చేయనున్న స్ఫూర్తి వనానికి ప్రధాన మంత్రి మోదీ పిలుపు మేరకు ప్రతి ఇంటి నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు వెల్లడించారు. నాయకులు జగన్‌రెడ్డి, రవి, ఆనంద్, రాజన్న, రాజేశ్వర్‌రెడ్డి నాయకలు పాల్గొన్నరు.

అన్నివర్గాల సంక్షేమానికి సీఎం కృషి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలోని అన్ని వర్గాల సంక్షేమానికి, అభ్యున్నతికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని నుడా చైర్మన్ ఈగ సంజీవ్‌రెడ్డి తెలిపారు. నగరశివారులోని బోర్గాం(పి)లోగల తన నివాసంలో సోమవారం మోపాల్ గౌడ సంఘం భవన నిర్మాణానికి ఎమ్మెల్యే నిధుల నుంచి రూ.5లక్షలు నిధుల మంజూరు పత్రాన్ని ఆయన అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ రూరల్ నియోజకవర్గంలో అన్ని వర్గాల అభివృద్ధికి పాటుపడుతున్నారని పేర్కొన్నారు. అనంతరం గౌడ సంఘ ప్రతినిధులు సంజీవ్‌రెడ్డిని సన్మానించారు. నాయకులు సతీష్‌రెడ్డి, మోతె గంగాధర్‌గౌడ్, దత్తాగౌడ్, ఎల్లాగౌడ్, రాజేశ్వర్‌గౌడ్, సయ్యద్ నబీ, గణపతి, ప్రవీణ్, ఈశ్వర్‌గౌడ్, రామాగౌడ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు ప్రారంభం



సిరికొండ: మండలంలోని తూంపల్లిలో నిర్మించనున్న అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులను జెడ్పీటీసీ మాన్‌సింగ్ సోమవారం ప్రారంభించారు. సర్పంచ్ పల్లె బాలమణిమల్లేష్, ఎంపీటీసీ లింగం, ఉపసర్పంచ్ నాగవ్వ, మహేందర్, భీమన్న, ప్రవీన్ తదితరులు పాల్గొన్నారు.

వాహన తనిఖీలు ప్రారంభం



డిచ్‌పల్లి: రాష్ట్రంలో ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో సోమవారం మండలంలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టారు. ప్రయాణికులు రూ.50వేల కంటే ఎక్కువ నగదును తీసుకెళ్తుంటే ఆధారాలు చూపాల్సి ఉంటుందన్నారు. లేదంటే ఆ డబ్బులను స్వాధీనం చేసుకుంటామని పోలీసులు తెలిపారు.

అభివృద్ధి చేశా.. మరోసారి ఆశీర్వదించండి!



బర్ధిపూర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీజీగౌడ్



కులసంఘాలకు నిధుల ప్రొసీడింగ్ అందజేస్తున్న ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

- రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్
- గ్రామాల్లో అభివృద్ధి పనుల ప్రారంభం

డిచ్‌పల్లి/సిరికొండ/ఇందల్వాయి: నియోజకవర్గంలో పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశానని, ప్రజలు అభివృద్ధిని చూసి తనను మరోసారి ఆశీర్వదించి, గెలిపించాలని రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఘన్‌పూర్ గ్రామంలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు చెప్పే కల్లబొల్లి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని కోరారు. తాను మరోసారి ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత డిచ్‌పల్లి, నడిపల్లి, డిచ్‌పల్లి రైల్వేస్టేషన్, ఘన్‌పూర్ తండాలను కలిపి డిచ్‌పల్లి మున్సిపాలిటీగా అప్‌గ్రేడ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. మాజీ ఎమ్మెల్సీ వీ.గంగాదర్‌గౌడ్ మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ మూడోసారి బాజిరెడ్డి గోవర్ధన్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని, మీరంతా ఆయనకు హ్యాట్రిక్ విజయం అందిస్తే ఈసారి మంత్రి పదవి ఖాయమన్నారు. ఎమ్మెల్యేను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సత్కరించారు. అంతకుముందు పలు కుల సంఘాల కమ్యూనిటీ భవనాల నిర్మాణాలకు నిధుల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే అందజేశారు. అనంతరం ఎమ్మెల్యేసమక్షంలో పలువురు యువకులు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బర్ధిపూర్ గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంభించాల్సి ఉండగా మధ్యాహ్నం ఎన్నికల కోడ్ రావడంతో ఎలాంటి ప్రారంభోత్సవ కార్యక్రమాలు చేపట్టకుండా ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఐడీసీఎంఎస్ చైర్మన్ సాంబరి మోహన్, ఎంపీటీసీ కుర్రిసవిత రామకృష్ణ, ఉప సర్పంచ్ రంజిత్, బీఆర్‌ఎస్ నాయకులు చింత శ్రీనివాస్‌రెడ్డి, దాసరి లక్ష్మీనర్సయ్య, శక్కరికొండ కృష్ణ, సొసైటీ చైర్మన్ గజవాడ జైపాల్, రామకృష్ణ, వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత బియ్యం అందిస్తోంది కేంద్ర ప్రభుత్వమే



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

సుభాష్‌నగర్: రాష్ట్రంలో నిరుపేదలకు రేషన్ దుకాణాల ద్వారా ఉచిత బియ్యాన్ని కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీ అందిస్తున్నారని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. నగరంలోని ఎల్లమ్మగుట్టలోగల రేషన్ దుకాణంలో ఉచిత బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని సోమవారం ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా యెండల మాట్లాడుతూ.. కరోనా విపత్కర సమయంలో దేశ ప్రజలకు ఉచితంగా పది కిలోల చొప్పున ఉచిత బియ్యాన్ని అందించిన ఘనత ప్రధానికే దక్కుతుందన్నారు. పేదల ప్రభుత్వంగా చెప్పుకునే బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదలకు కేవలం కిలో చొప్పున మాత్రమే తన వాటాగా పంపిణీ చేస్తుందని, ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి రావాలని ప్రజలు బలంగా కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు గుణపాఠం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రేషన్‌డీలర్లకు మూడునెలలుగా కమీషన్ చెల్లించకపోవడం శోచనీయమన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి మాదాసు స్వామియాదవ్, వేణుగోపాల్, ప్రతాప్, రాహుల్, బొబ్బిలి శ్రీనివాస్, మహేందర్ వర్మ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

అర్బన్ ఎమ్మెల్యేకు మద్దతుగా తీర్మానం



నిజామాబాద్‌నాగారం: నగరంలోని శ్రీ సేవాలాల్ బంజారా ఎస్టీ సేవా సంఘం సభ్యులు వచ్చే ఎన్నికల్లో అర్బన్ ఎమ్మెల్యే బిగాల గణేశ్‌గుప్తాకు మద్దతు ప్రకటించారు. ఈమేరకు సోమవారం వారు నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిసి మద్దతు ప్రకటించి, సన్మానించారు. ఎన్నికల్లో బీఆర్‌ఎస్‌కు ఓటు వేసి, గెలిపిస్తామని తెలిపారు. సంఘ సభ్యులు జరుపుల రాములు, జాదవ్ మంగిలాల్, తనజీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	59,700	వెండి (కిలో)	73,800
22 క్యారెట్స్	54,037	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	200
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	800

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	5	10	గాజరుగడ్డ	30	50
బెండకాయ	30	50	పచ్చిమిర్చి	35	60
బీరకాయ	30	50	దోసకాయ	20	40
దొండకాయ	20	40	ఆలుగడ్డ	17	30
బీర్నిసుకాయ	50	75	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	60	గోబిపువ్వు	40	60
వంకాయ	40	60	బీట్‌రూట్	30	60
పాలకూర	50	70	కరివేపాకు	40	60
మెంతికూర	70	90	చామగడ్డ	40	60
కొత్తిమీర	80	100	గోరుచిక్కుడు	35	60
పుదీనా	50	70	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	40	60			

– సుభాష్‌నగర్

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	మాడ్-2023-(తెలుగు)-10.35, 10.30 : స్కంద(తెలుగు)-1.20,7.25 రూల్స్ రంజన్(తెలుగు)-4.25
స్క్రీన్-2	చిన్న(తెలుగు)-10.40,4.30 మాడ్-2023(తెలుగు)-1.40 జవాన్(హిందీ)- 7.20 మిషన్ రాణిగంజ్(హిందీ)-10.30
స్క్రీన్-3	చిన్న(తెలుగు)-1.30,7.45, 10.30 మామా మశ్చీంద్ర(తెలుగు)- 4.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మిషన్‌రాణిగంజ్(హిందీ)-10.00, 10.25 మామా మశ్చీంద్ర(తెలుగు)-1.00 మ్యాడ్(తెలుగు)-4.10 జవాన్(హిందీ)- 7.00
స్క్రీన్-2	ది క్యార్పిస్ట్(ఇంగ్లీష్)-1.00 స్కంద(తెలుగు)- 3.35 మ్యాడ్(తెలుగు)-7.05 చిన్న(తెలుగు)-10.15
స్క్రీన్-3	ది క్యార్పిస్ట్(ఇంగ్లీష్)-10.35 చిన్న(తెలుగు)-1.10 మిషన్ రాణిగంజ్(హిందీ)-4.10 రూల్స్ రంజన్(తెలుగు)-7.10, 10.30
స్క్రీన్-4	రూల్స్ రంజన్(తెలుగు)-10.00 800(తెలుగు)-1.20 మంత్ ఆఫ్ మధు(తెలుగు)-4.40 ది క్యార్పిస్ట్(ఇంగ్లీష్)-7.40 స్కంద(తెలుగు)-10.15
దేవి	మాడ్(తెలుగు)-11.15,2.15 రూల్స్ రంజన్(తెలుగు)-6.00,9.15
నటరాజ్	చిన్న (తెలుగు)
లలితామహల్	మామా మశ్చీంద్ర(తెలుగు)- 11.15 , 6.15 చంద్రముఖి-02 (తెలుగు)-2.15, 9.15
విజయ్	స్కంద (తెలుగు)